క్లుప్తంగా

బీసీలు ఏకం కావాలి



లింగంయాదవ్

కొండమల్లేపల్లి: పార్టీలకతీతంగా బీసీలు ఏకం కావాలని కొండమల్లేపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుండె బోయిన లింగంయాదవ్ అన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీలు అంతా 42శాతం రిజర్వేషన్ల కోసం పార్టీలకతీతంగా ముందుకు సాగాలని ఆయన కోరారు.రాజ్యాధికారమే ధ్యేయంగా రిజర్వేషన్లు సాధించాలని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఉన్న బీసీలంతా ఏకమై లక్ష్య సాధనకు ముందుకు రావాలని ఆకాంక్షించారు.

పురుషోత్తంరెడ్డికి నివాళి



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ: రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తంరెడ్డి ఆదివారం హైదరాబాద్‌లో అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హైదరాబాద్‌లో పురుషోత్తంరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.పురుషోత్తంరెడ్డి మృతి కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు సిరాజ్ ఖాన్, దొంతినేని వెంకటేశ్వరరావు ఉన్నారు.

దేవరకొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా తగుళ్ల సర్వయ్య






సర్వయ్య వైస్ చైర్మన్   రాములు డైరెక్టర్

గుర్రంపోడు : దేవరకొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా తగుళ్ల సర్వయ్య, డైరెక్టర్‌గా గుండెబోయిన రాములు నియమితులయ్యారు. సర్వయ్య కాంగ్రెస్ పార్టీ గుర్రంపోడు మండల అధ్యక్షుడిగా, రాములు పోచంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుడిగా పనిచేస్తున్నారు. సీనియర్ నాయకులైన వీరికి మార్కెట్ కమిటీ పదవులు దక్కడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు. తమకు పదవులు ఇచ్చినందుకు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

పీఆర్‌టీయూ జిల్లా కార్యవర్గంలో పెద్దపీట

గుర్రంపోడు : పీఆర్‌టీయూ జిల్లా కార్యవర్గంలో గుర్రంపోడు మండలానికి చెందిన పలువురికి సంఘ నాయకులకు స్థానం లభించింది. జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా కత్తి యాదగిరి రెడ్డి, ఈగల స్వరూప్ రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా జూలకంటి జ్యోతి, జిల్లా కార్యదర్శిగా అద్దంకి సునీల్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులుగా అంగోతు సీతారామ్, వట్టె లింగారెడ్డి, జిల్లా కార్యదర్శులుగా పగిళ్ల మనోజ, అజ్మత్ అలీ, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కుంభం నరేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. వీరికి మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎండీ గౌస్‌మొయినుద్దీన్, వద్దిరెడ్డి మధుసూదన్‌రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు.

సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ,కర్నాటి లింగారెడ్డి

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీలోని హిల్‌కాలనీ 6వ వార్డులో సీసీరోడ్ల పనులకు ఆదివారం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ,జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ ఆదాసు నాగరాణివిక్రం, కౌన్సిలర్లు రమేశ్‌జీ కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగారెడ్డి,పగడాల నాగరాజు, సీతారాం నాయక్, మంద కిశోర్, చిత్రంశ్యాం, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెద్ద మాలగా పరిక సైదులు



నియామకపత్రం అందజేస్తున్న సభ్యులు

త్రిపురారం : మండలంలోని దుగ్గెపల్లి గ్రామ మాల సంఘంలో పెద్ద మాలగా గ్రామానికి చెందిన పరిక సైదులును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని మాల కులస్తులు మూకుమ్మడిగా తీర్మానం చేసి పరిక సైదులుకు పెద్ద మాలగా నియామక పత్రాన్ని అందజేశారు.

‘మిర్యాల’లో మళ్లీ భువన్ సర్వే

- ప్రతి ఇంటికీ జియోట్యాగింగ్
- ఇక తప్పుడు ఆస్తి పన్నులకు చెక్
- మున్సిపాలిటీకి భారీగా పెరగనున్న ఆదాయం



మిర్యాలగూడ పట్టణ వ్యూ

మిర్యాలగూడ టౌన్: ఆస్తి పన్నుల చెల్లింపులో లోపాలు, అక్రమాలకు మున్సిపల్ శాఖ సాంకేతిక పరిజ్ఞానంతో చెక్ పెట్టనున్నది. ఇప్పటికే ఆన్‌లైన్ వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. ఆదాయాన్ని పెంచేందుకు, అక్రమాలను అరికట్టేందుకు నడుంబిగించింది. మున్సిపాలిటీలోని ఇళ్లకు వెళ్లి పూర్తి స్థాయిలో కొలతలు తీసుకొని, గూగుల్ మ్యాప్ ద్వారా ప్రతి నిర్మాణాన్ని ఫొటోలు తీసి వాటిని భువన్ యాప్‌లో అప్‌లోడు చేసి, జియో ట్యాగింగ్ చేస్తున్నారు. ఇంటికి సంబంధించిన కొలతలు, ఏరియా పేరు, చదరపు మీటర్ల వివరాలతో పాటు ఇళ్ల ఏ టైప్, ఎన్ని అంతస్తులు, నివాసానికి వినియోగిస్తున్నారా..వాణిజ్యం కోసం వినియోగిస్తున్నారా..అనే పూర్తి వివరాలను భువన్ యాప్‌లో నమోదు చేయగానే మున్సిపాలిటీ నిర్దేశించిన ప్రకారం ఆస్తి పన్నులు లెక్కిస్తారు.

నమోదు ప్రక్రియ ప్రారంభం

మున్సిపాలిటీలో ప్రస్తుతం 11, 12వ వార్డులో సర్వే చేపట్టనున్నారు. మున్సిపాలిటీలో మొత్తం 48 వార్డులలో మున్సిపల్ అధికారుల లెక్కల ప్రకారం అసైస్‌మెంటు 26 వేల 79 ఉండగా ప్రతి గృహాన్ని భువన్ యాప్‌లో నమోదు చేశారు. ప్రస్తుతం నివాస, వాణిజ్య గృహాలకు చెల్లిస్తున్న పన్ను ఎంత..? మున్సిపల్ లెక్కల ప్రకారం రావాల్సింది ఎంత రావాలి..? అనే దానిపై ఆన్‌లైన్‌లో పక్కగా నమోదు చేసేందుకు మున్సిపల్ వాఖ తిరిగి మళ్లి సర్వే కొనసాగిస్తున్నారు.

గతంలో వి.యాప్ ద్వారా..

గతంలో వి. మ్యాక్స్ సంస్థ కంపెనీ ద్వారా సర్వేను చేపట్టారు. దీంతో ఆ సర్వే మధ్యలోనే నిలిచిపోయింది.అయితే మున్సిపల్ అధికారులకు ఎంతో కొంత ముట్ట చెప్పి, అసలు ఆస్తి పన్నుకన్న తక్కువగా రాయించుకొని నేటి వరకు కూడా అదే చెల్లిస్తున్నారనే ప్రచారం సాగుతుంది. రికార్డుల్లో చూపించే కొలతల కంటే ఎక్కువ విస్తీర్ణం, అదనంగా నిర్దేశించిన గదులు, అంతస్తులకు పన్నులను చెల్లించలేదు. భువన్ యాప్‌లో మున్సిపల్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఆయా ఇంటి కొలతలను కొలిచి వాటి ఫొటోలను సైతం అప్‌లోడు చేయాల్సి ఉంటుంది. ఈ సమయంలో తప్పుడు కొలతలను నమోదు చేస్తే, జియోట్యాగింగ్ ద్వారా బయటపడే అవకాశం ఉందనే భయంతో పక్కాగా ఆస్తుల కొలతలు, వివరాలను నమోదు చేస్తున్నారు. ప్రస్తుతం ఆందాల్సిన పన్నుల కంటే అదనంగా 30 నుంచి 50 శాతం అదనంగా మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే అవకాశం ఉంది. రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్, మిక్స్‌డ్ రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్, రాష్ట్ర, కేంద్ర కార్యాలయాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల ద్వారా మున్సిపాలిటీ వారు అసిస్‌మెంటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలను కలుపుకొని ఆస్తిపన్ను వసూళ్లు 24 కోట్ల 65లక్షల 17 వేల రూపాయల వరకు వసూలు చేయాల్సి ఉంటుంది.

సర్వే నిర్వహిస్తున్నాం

మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న భువన సర్వే పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. ఈ సర్వే పూర్తి అయితే అసెస్‌మెంటు ప్రకారం దేనికి ఎంతో అనేది సమగ్ర సమాచారం అందుంతుంది. దీని వలన మున్సిపాలిటీకి మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఆయా వార్డుల్లో ఆరు టీంల ద్వారా చేపట్టిన సర్వేను వేగవంతంగా నిర్వహిస్తున్నాం.

– మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

అయితే ఈ సర్వే పూర్తి స్థాయిలో నిర్వహించి పకడ్బందీగా కొలతలు నిర్వహిస్తే ఆస్తి పన్నులు మరో 6 నుంచి 8 కోట్ల రూపాయల వరకు మున్సిపల్ ఆదాయం పెరిగే అవకాశం ఉంది. మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణలో ఆర్‌ఓ ఆధ్వర్యంలో ఇద్దరు ఆర్‌ఐలు, ఆరుగురు బిల్ కలెక్టర్లతో పాటు వార్డు ఆఫీసర్ల ద్వారాగ సర్వే పూర్తి స్థాయిలో నిర్వహించి మున్సిపల్ ఆదాయం పెంచుకునే దిశగా అధికారులు కసరత్తుగ చేపట్టారు.

దళిత ప్రజాసంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : దళిత ప్రజా సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని వడ్డెర సంఘం భవనంలో జరిగిన దళిత ప్రజా సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా దళిత సంక్షేమ సంఘం నాయకులు కత్తుల సూర్యనారాయణ, బీసీ, వడ్డెర సంఘం నేతలు గుంజ శ్రీనివాస్, ఎల్లయ్య మాట్లాడుతూ దళిత ప్రజా సంక్షేమ సంఘం అనేది ఏ సంఘానికి వ్యతిరేకంగా కాదన్నారు. ఈ సంఘంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉన్నారని అన్నారు. సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మిర్యాలగూడ దళిత ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఆకారపు రాములు, ఉపాధ్యక్షులుగా పందిరి పరశురాములు, ప్రధాన కార్యదర్శిగా పల్లె ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా పాతకోటి అనిల్, కోశాధికారిగా వల్లపట్ల వినోద్‌లతో పాటు రాంనాగయ్య, జిల్లా నరేందర్, మంద రాజులను కార్యవర్గ సభ్యులుగా ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు చింతల చెరువు మురళి, వెంకన్న, అబ్దుల్లా, దాసరి అనసూయ, శ్రీనువాస్, రాజేష్, వెంకటమ్మ ఉన్నారు.

ఉత్తమ సేవకులకే సమాజంలో గుర్తింపు



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు కృష్ణకాంత్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ: ఉత్తమ సేవకులకే సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బానావత్ సైదులునాయక్ అధ్యక్షతన ఆదివారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్‌నాయక్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్‌లు హాజరై ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన ఎంఈవోలను కూడా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చిట్టిబాబునాయక్, బాలాజీనాయక్, బాలునాయక్, రవినాయక్,లక్ష్మణ్‌నాయక్, గణేష్, వెంకట్‌రెడ్డి, తిరుపతి, స్కైలాబ్‌నాయక్, సీతారాంనాయక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం

కరాటే ఆత్మరక్షణకు ఎంతో దోహద పడుతుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో కాంగ్రెస్ నాయకుడు గుడిపాటి నవీన్ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న 22వ జాతీయ కరాటే ఓపెన్ చాంపియన్ షిప్ పోటీలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు కరాటే శిక్షణలు ఇవ్వడంతోపాటు జాతీయ స్థాయి కరాటే పోటీలను మిర్యాలగూడలో నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, రేపాల మధుసూదన్, ఎంఈవోలు మాలోతు బాలాజీనాయక్, వెంకన్న, శ్రీనివాసచారి, డౌహిల్ హైస్కూల్ కరస్పాండెంట్ సాయి శ్రీనివాస్, అర్జున్, సైదానాయక్ పాల్గొన్నారు.

మారుమూల ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న వంశీకృష్ణ



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మారుమూల ప్రాంతాల అభివృద్ధే నాట్కోట్రస్టు ధ్యేయమని ఆ ట్రస్టు ప్రాజెక్టు మేనేజర్ ముత్యాల వంశీకృష్ణ అన్నారు. నాట్కోట్రస్టు ఆధ్వర్యంలో సర్వేజన ఫౌండేషన్ సహకారంలో మండలంలోని నెల్లికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత ఎముకల, కీళ్ల వైద్య శిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న గిరిజన, బడుగు, బలహీన వర్గాల కుటుంబాల అభివృద్ధికి నాట్కోట్రస్టు ఆధ్వర్యంలో 18 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, గ్రామాల అభివృద్ధిలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 270 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్వేజన ఫౌండేషన్ ప్రతినిధి ప్రవీణ్, డాక్టర్లు చరణ్, సచిన్ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ: హైదరాబాద్‌లో అక్టోబర్ 3నుంచి 11వరకు శ్రీ వెంకటరమణ హోల్‌సేల్ జువెల్లర్స్ ఎగ్జిబిషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎండీ మనీష్ కోరారు.ఆదివారం దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

కార్యకర్తకు పరామర్శ

వేములపల్లి(మాడ్గులపల్లి): మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన మాజీ బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అంజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి ఆదివారం ఆసుపత్రికి వెళ్లి అంజిరెడ్డి పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, రాములుగౌడ్, యాదయ్య తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భగత్

తిరుమలగిరి(నాగార్జున సాగర్): మండలంలోని శ్రీరాంపల్లి గ్రామానికి చెందిన పీఏసీఎస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతిచెందింది. ఆదివారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండల కేంద్రానికి చెందిన అనెకబోయిన పిచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందడటంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు యడవల్లి విజయేందర్‌రెడ్డి, పిడిగం నాగయ్య, నాయకులు యడవల్లి మహేందర్ రెడ్డి, తిరుమల్, నాగేండ్ల వెంకట్‌రెడ్డి, పగడాల పెద్దిరాజు, శాగం కోటిరెడ్డి, నాగేష్, రమేష్, బాను, శ్రీనివాస్‌రెడ్డి, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

లాభాల బాటలో సంఘమిత్ర బ్యాంకు



మాట్లాడుతున్న సంగెం రామకృష్ణ

- బ్యాంకు చైర్మన్ సంగెం రామకృష్ణ

నల్లగొండ టౌన్: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తూ సంఘమిత్ర కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లాభాల బాటలో ముందుకెళుతోందని బ్యాంకు ఫౌండర్, చైర్మన్ సంగెం రామకృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక ఫంక్షన్ హాల్‌లో జరిగిన 52వ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. 1998వ సంవత్సరంలో స్థాపించబడిన సంఘమిత్ర కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు.. ఖాతాదారుల సేవే లక్ష్యంగా పని చేస్తూ అందరి మన్ననలు పొందుతోందన్నారు. 1035 మంది వాటాదారులతో రూ.145.61 లక్షల వాటాధనం కలిగి ఉందన్నారు. మొత్తం వ్యాపారం రూ.148.27 కోట్లకు పైబడిందన్నారు. రూ.1.7 కోట్లతో లాభాల బాటలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ జ్యోతి, బ్యాంకు వైస్ చైర్మన్ చక్రపాణి, మహ్మద్ షరీఫ్, పున్న చండికేశ్వర్, బొంగిరి భిక్షం, వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి, భిక్షారెడ్డి, లక్ష్మీనర్సు, పద్మ, భవాని, చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు కృషి

నాగార్జునసాగర్: జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు,హెల్త్‌కార్డులు దక్కేలా కృషిచేస్తున్నట్లు టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి తెలిపారు. నాగార్జునసాగర్‌లోని యూత్ హాస్టల్ సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో హైదరాబాద్, ఖమ్మం జిల్లాల తర్వాత నల్లగొండ జిల్లా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసేలా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సాగర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా పాకాల నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా ప్రకాశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమంలో దోసపాటి సత్యనారాయణ, గిరిధర్, దోటి శ్రీనివాస్, అహ్మద్, యాదగిరి, దోసకాయల లింగయ్య, వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, పాకాల నరసింహ, రాంరెడ్డి, రమేశ్,తల్లం శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

హాలియా : ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో అక్టోబర్ 1, 2వ తేదీల్లో జరగబోయే అండర్–17 విభాగం రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఫుట్‌బాల్ పోటీలకు హాలియా పట్టణానికి చెందిన విద్యార్థి చింతలచెరువు తేజ ఎంపికయ్యారు. విద్యార్థి చింతలచెరువు తేజ ప్రస్తుతం చండూరులోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నట్లు ఆ పాఠశాల ప్రిన్స్‌పాల్ కె అర్జున్, కోచ్ లింగ్యానాయక్ ఆదివారం తెలిపారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థి తేజ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఫుట్‌బాల్ పోటీలకు ఎన్నిక కావడం చాలా గర్వకారణమన్నారు.

కోటి వృక్షాలను పెంచడమే లక్ష్యం



మాట్లాడుతున్న నరేందర్

నకిరేకల్ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా నకిరేకల్ వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఒక కోటి వృక్షాలను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని క్లబ్ అధ్యక్షుడు గుండా నరేందర్ తెలిపారు. నకిరేకల్‌లో ఆదివారం నిర్వహించిన వాసవీ క్లబ్ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గజ్జెల రామకృష్ణ, కపుల్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ గుండా గోపి, వీరవెల్లి రఘునాథ్ పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతోనే పేదరిక నిర్మూలన సాధ్యం

కేతేపల్లి: కమ్యూనిస్టుల విధానాలతోనే దేశంలో నిరుద్యోగం, పేదరిక నిర్మూలన సాధ్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కేతేపల్లి మండలంలోని బొప్పారం గ్రామంలో నిర్వహించిన సీపీఎం 15వ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్‌డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో దేశంలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందన్నారు. పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల, బొజ్జ చినవెంకులు, సీహెచ్.లూర్దుమారయ్య పాల్గొన్నారు.

అవార్డు ప్రదానం

మిర్యాలగూడ టౌన్ : లయన్స్‌క్లబ్ , చైతన్య జన సేన దివ్యాంగ క్లబ్‌లు చేపట్టిన స్వచ్ఛంద సేవలకు గౌరవం దక్కింది. లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ –320 వారు సేవలను గుర్తించి లయన్స్‌క్లబ్ , చైతన్య జన సేన దివ్యాంగ క్లబ్ చాటర్ ప్రెసిడెంట్ కోల సైదులు ముదిరాజ్, చాటర్ సెక్రటరీ సింగు రాంబాబుకు హంగర్ అవార్డును ఆదివారం కొత్తగూడెం జిల్లా పాల్వంచలో జరిగిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారు వారికి అందజేశారు.

వ్యక్తిగత ఆరోగ్యంపై అవగాహన అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న రాజు



పాల్గొన్న విద్యార్థినులు

మిర్యాలగూడ టౌన్ : ప్రతి ఒక్కరికి వ్యక్తిగత ఆరోగ్యంపై అవగాహన అవసరమని సామాజిక వెత్త డాక్టర్ జాడి రాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని రామచంద్రాగూడెంలో గల మీనా ఇంజనీరింగ్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సాధారణంగా వచ్చే వ్యాధులు–తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం వచ్చే సిజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జేవీవీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు చెకుముకి లాంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కోల శ్రీనివాస్, పాదూరి రమణారెడ్డి, కళాశాల ఇంచార్జీ విలియం తదితరులున్నారు.